"చంద్రా!

నీవు వ్రాసిన వుత్తరం అందినది. నీవూ మీ శ్రీవారు ఆనందంగా వున్నందుకు చాలా సంతోషము. నీవు సంక్రాంతికి తప్పక అమ్మగారింటికి వస్తావనీ, నన్నుకూడ అక్కడే కలుసుకొని మన చిన్ననాటి స్నేహితురాండ్రందరితోనూ సరదాగా కాలక్షేపం చేద్దామని వుందనీ ఎంతో వుత్సాహంగా వ్రాసేవు. కాని చంద్రా! పండుగరోజుల్లో నెలపట్టినప్పటినుంచీ ఎంతో హుషారుగా వుండే నాకు, ఈ సంవత్సరం పండుగకు పుట్టింటికి వెళ్ళకుండా వుంటేనే మంచిదని తోస్తూవుంది. కాని తప్పదు. నా వివాహమైన తరువాత ఇదే మొదటి సంక్రాంతి. కనుక వెళ్ళక తప్పదు. కాని మావారికి పండుగ రోజుల్లోనే ఏదో ఆఫీసులో ఇన్‌స్పెక్షను అంటున్నారు. ఏమి ఆఫీసులో, ఇనస్పెక్షనులో! నాకు జీవితమే ఒక పరీక్షగా వుంది. మా దాంపత్యంగురించి నేనేమి కలలుగన్నానో అవన్నీ కల్లలుగానే అనిపిస్తున్నవి. ఆరుమాసాల ఈ నా దాంపత్య జీవితంలో నేను తెలుసుకున్న దానిని నీకు వుత్తరాల ద్వారా వ్రాయజాలను. కాని ఒక్కటి మాత్రం నిజం. పైకి నవ్వుగా వున్నదంత దిగి పూటిలో దించుకపోయేను. దినదినం నాకొక గింపంగా, మనసులో రంపపుకోతగా బ్రతుకుతున్నాను. చంద్రా! నీకు చెప్పవలసిన సంగతులు ఎన్నో వున్నవి. నీ సలహా ఇప్పుడు నాకెంతో అవసరం. నీవు మీ శ్రీవారికి ఈ విషయాలేమీ చెప్పకుండా ఒక్కసారి నన్ను చూడాలని వుందని చెప్పి రావాలి. కూడా మీ చిన్న మరదిని తోడు తెచ్చుకో. ఒకటి రెండు రోజుల్లో వెళ్ళిపోవచ్చు, తప్పక వస్తావుకదూ!

ఇట్లు, నీ కాంతి.

ఈ త్తరం చదువుతున్న చంద్రావతి భారంగా నిట్టూర్పు విడిచి వుత్తరాన్ని మడచి డ్రాయరులో పెట్టింది. ఆమెకు తన చిన్ననాటి స్నేహితురాలు కాంతిను గూర్చిన కొన్ని మధుర సంఘటనలు మనసులో మెదల జొచ్చెయి.

'చెప్పవే కాంతా! రాత్రి ఏం జరిగిందో మొదటినుంచీ వివరంగా చెప్పవే."

"పోవే! వివరంగా చెప్పాలిట. తొందర పడకు. నీ పెళ్లి పదిరోజులేగా వుంది."

"అదే నేనూ చెబుతూంట. నీ అనుభవాలు చెప్పితే."...

"ఆ! చెప్పితే...?"

"నేనూ నేర్చుకుంటానని"

కాంతి కిలకిల నవ్వింది.

"చెప్పవుటే" దీనంగా ముఖం పెట్టి, గోముగా కళ్ళలో కళ్లు కలుపుతూ అడిగింది తాను.

'ఏమని చెప్పమంటావు? నాకు సిగ్గుగా వుంది" గతరాత్రి మధురస్మృతులు మన [illegible] పులకరింపచేసిన మేనును ఒకసారి విదలించుకుని మత్తెక్కిన సోగకన్నులను క్రిందికి దించుకుంది కాంత.

"అంతేనా మరి! నీ అనుభవాలు నాకు, నా అనుభవాలు నీకు చెప్పాలని ఒకరికొకరు చేసుకున్న వాగ్దానం మరిచిపోయేవా? మన స్నేహానికి గుర్తుగా, ఎప్పుడూ విడిపోని జంటగా వుండేమనం విడిపోవలసిన రోజు వచ్చేక, ఆరోజున జరిగిన సంఘటనలు ఒకరికొకరు చెప్పుకోవాలని చేసుకున్న వాగ్దానం జ్ఞాపకం తెచ్చుకో! నాకే ముందుగా వివాహం అయివుంటే నా అనుభవాలు నీకు చెప్పి వుండేదానినే గా!" నిష్ఠూరంగా అన్నది తాను.

"కోపగించుకోకు చంద్రా! మన ఇద్దరి మధ్య రహస్యాలు లేవు. కాని అన్నీ చెప్పమంటే ఎలా?"

"పోవే! నీవు మరీను. పోనీ నేనే మొదలు పెడతాలే. ఘుమ ఘుమలాడే మైసూరు అగరువత్తులు సువాసనలను నాలుగు వైపులా వెదజల్లుతున్నాయి. మంచం పందిరికి కట్టబడిన మల్లెదండలు ముసిముసి నవ్వులు చిలకరిస్తున్నాయి. గదిలో చల్లబడిన పన్నీటి వాసన, టేబులుఫాన్ ఇచ్చేగాలిలో కలసి నాసికారంధ్రాలతో దోబూచులాడుతున్నాయి. ముడతలు లేకుండా పట్టెమంచంపై పరచబడిన తెల్లని దుప్పటిమీద ఉన్న తెల్లని మల్లెలు మనసులో మధురమైన కోర్కెలు రేపుతున్నాయి. మా ఇద్దరినీ ఆఖరిసారిగా ఒకరితో మరొకరికి గంధం వ్రాయించి పేరంటాళ్ళు అంతా కిలకిల నవ్వులతో గలగల గాజుల చప్పుడుతో బైటికి వచ్చి గదితలుపు బైట గొళ్ళెం పెట్టేరు. తరువాత ఏమైంది?"

"మీరంతా వెళ్ళిపోగానే నా కాళ్లు భయంతో గజగజ వణికేయి. నీ కన్న మల్లెలు, అత్తరులు మనసులో తీయని కోర్కెలు రేపుతున్నా, భయంతో గుండెలు గంతులు వేసేయి. టేబులుపై నున్న లడ్డూ మిఠాయిలు నన్ను చూచి ఎగతాళి చేస్తున్నట్లు అనిపించేయి. బైటసద్దు అణగిపోగానే మావారు తలుపుదగ్గరగా నిలచిన నా వద్దకు వచ్చేరు. ముఖంవైపు చూడాలని కోరికగా వున్నా భయంవల్ల నా తల పైకి లేవలేదు. అలాగే రెండు మూడు సార్లు వారు కిటికీవద్దకూ, ద్వారం వద్దకూ వచ్చి ఏమేమో చేసేరు.

"అదేలే! ఏమైనా కన్నాలు వున్నవేమో, వాటివద్ద ఎవరైనా వున్నారేమోనని చూచి ఉంటారు; తరువాత?"

"తరువాత నా చేత మాట్లాడించాలని వారుచేసిన ప్రయత్నాలన్నీ వృధా అయ్యేయి. ఇంకేం చేయాలో తోచక 'మీ వూరిలో ఆడవాళ్ళకుకూడా మీసాలు వస్తాయా?' అన్నారు. నా గుండెలు గుభేలుమన్నాయి. ఎందుకంటే నా ఎర్రని ముఖం మీద [illegible] మసి నావి పూసేరేమోనని వులిక్కిపడి వంచిన తల ఎత్తి వారి ముఖంలోనికి చూచేను. ఆ ఎర్రని గుండ్రని అద్దం లాంటి వారి ముఖంలో, మనసులోని కోరికలు ప్రతిబింబిస్తున్నట్లు తోచింది. నేను చూడగానే వారికళ్లు మిలమిల మెరసి ఆనందంతో చిందులు త్రొక్కుతున్నట్లు తోచింది. నేను క్రిందికి చూస్తే ఆ కళ్లలోని ఆనందం తగ్గిపోతుందేమో అన్నట్టుగా, నా చూపుల్ని మళ్లించుకోలేకపోయేను. అదే



నరసిం



# ...బు రహస్యం

మూరి హా శెట్టి బు

అదనుగా చూచికొబోలు వారు నావెనుకగా చేతులు వేసి మెల్లిదిగా దగ్గరకు తీసుకుంటూ భయపడుతున్న నావైపు తియ్యని చిరు నవ్వును విసిరేరు."

కాంత అంతవరకూ చెప్పి వూరుకుంది. అయితే తాను వూరుకోలేదు.

"తరువాత ?"

"ఆ! తరువాత ?" చిలిపిగా వెక్కిరించి తన నెత్తిపై మృదువుగా మొట్టింది. అయినా తాను విడిచిపెట్టలేదు.

"చెప్పవే! తరువాత ఏంజరిగిందో

'ఎలా చెప్పమంటావే! శారీరకంగాను మానసికంగాను కలిగిన అనుభూతుల్ని, మాటల్లోనికి మార్చాలంటే మాటలా?' అంది కాంత. అప్పుడు తాను కిలకిలా నవ్వింది. ఆపుకోలేక పకపకా నవ్వింది. ఆమధురఘట్టం జ్ఞప్తికిరావడంతో ఇప్పుడుకూడ మరోసారి నవ్వ లేకుండా వుండలేకపోయింది చంద్రావతి.

"ఏమిటి వదినా! ఒక్కర్తివూ అలా నవ్వుకుంటున్నావు" అంటూ వచ్చేడు అవతల వరండా వార్తాపత్రం చదువుతున్న శేఖరం.

"ఏం లేదు లేవోయ్" అంది చంద్రావతి ఇంకా నవ్వుతూనే.

"ఏమీ లేకుండా నవ్వుతారా ఎవరైనా? చెప్పు వదినా అదేమిటో. నేనుకూడ కొంచెం నవ్వుకుంటాలే" అంటూ హిహిహి అన్నాడు శేఖరం.

"ఏంలేదుగాని, భోజనం పెడతా! రా! మళ్లీ స్కూలుకు టైము అయిపోతుంది."

"అయితే అవుతుంది. నీవెందుకు నవ్వేవో చెప్పాలి..." అన్నాడు.

"వూరికేనే నోయ్"

"వదినా! వూరికే నవ్వేవాళ్లు ఎవరో తెలుసా?"

"ఎవ్వరు?"

"పిచ్చివాళ్లు" హి హి హి అని మళ్లీ నవ్వేడు.

"అబ్బబ్బ! చాల్లేవోయ్! అన్నగారి బుద్ధులు తమ్ముడికి లేకుండావుంటాయా. తమ్ముడివేగా నీవు" అంది చంద్రావతి నవ్వుతూ;

"మా అన్నలాంటి మంచివాళ్లెవరూ లేరు వదినా."

"కాదని ఎవరన్నారు?"

"అయితే నేనూ మంచివాడి నేగా"

"చాలు లేవోయ్. లాయర్ లా ప్రశ్నలపై ప్రశ్నలు వేసి నీకు కావలసిన జవాబు రాబట్టుకోవాలని చూస్తావు."

"లాయర్ లా అంటావేమిటే వదినా! నేను కాబోయే లాయర్ని."

"ఔను. మీ అన్న డాక్టరయ్యేరు. నీవు లాయరవ్వు. ఇంట్లో ఒకప్రక్క రోగులు, మరోప్రక్క క్లయింట్లూ వస్తూవుంటారు.

"ఏమిటోయ్ క్లయింట్లుఅంటున్నావ్?" అంటూ వచ్చేరు డాక్టరు శంకరం.

అన్నగారిని చూడగానే పిల్లిలా వంట గదిలోనికి జారుకున్నాడు శేఖరం. "లాయరు గారూ! వంటగదిలో మీ కంపెనీ" అంది చంద్రావతి నవ్వుతూ!

'ఎవరూ' అన్నాడు శంకరం.

"మీ తమ్ముడు లాయరవుతాట్ట"

"ఎందుకు కాకూడదూ! వాడికి ఆ వృత్తే తంపుంటే తప్పక అలాగే అవుతాడు" అన్నాడు నవ్వుతూ శంకరం.

"వదినా!" అని శేఖరం పిలవడంతో వంటగదిలోనికి వెళ్ళి అన్నంవడ్డించి మళ్ళీ వచ్చింది చంద్రావతి. ఈలోపున శంకరం బట్టలు మార్చుకుని ఈజీచేయిర్ లో కూచు న్నాడు.

"ఏమండీ"

"ఏమిటండీ"

"అదిగో మొదట్లోనే వెటకారం",

"పోనీ చివర అడతాలే"

"చెపేది విందురూ"

# ★ అసలు రహస్యం ★

"చెబుతారూ"

"నేనువెళ్ళి కాంతను చూచిరావడానికి మీ పర్మిషను కావాలి"

"ఏ కాంతా?"

"మీకు ఇంత మతిమరపు అయితే పేషంట్లకు మందు లెలా ఇస్తున్నారో తెలీదు. కాంత నా చిన్ననాటి స్నేహితురాలనీ, దాని సంగతులు ప్రతిరోజూ మీకు చెబుతూ నేవున్నా. కాంత ఎవరూ అని నన్నడిగితే ఏం చెప్పనుంటారు?"

"ఓహో! మీ కాంతా! అస్తమాను "మాకాంత, మాకాంత" అనేదానివి ఇప్పుడు పట్టి కాంత అంటే ఎవరో అనుకున్నాలే. అసలు ఆవిడ పేరు 'మాకాంత' అనే నే విన్నాన్నో అనుకున్నాను."

"పోదురూ! పోనీ— మా కాంతను చూడడానికి వెళ్ళాలనివుందండీ."

"వెళ్ళండి"

"వేళాకోళం కాదు. సీరియస్ గానే సుమా అడుగుతూంట?"

"ఏం! అంత అర్జంటుగా ఎందుకు?"

"ఏమోనండీ! అది చాలా బాధల్లో వున్నట్లుగా తోస్తూవుంది. వివరాలేమీ వ్రాయలేదు. కాని మీ పర్మిషను తీసుకుని నన్ను ఒక్కసారి రమ్మనికోరింది. అక్కచెల్లెళ్లలా పుట్టినప్పటినుంచి ఒక్కచోట పెరిగాం. ఎందుకో అది ఈనాడు కష్టాల్లో వుందంటే నామనసు బాధగావుంది" అని మనసులోని బాధను ముఖంలో వ్యక్తం చేసింది.

"ఆగు! ఆగు! ఇంకా ఈ సంభాషణ సాగనిస్తే నా ఎదురుగానే ఏడ్చేటట్లుగా వున్నావు" అన్నాడు శంకరం.

"ఔనండి ఏమి చేయమంటారు? మా హృదయాలు అంత దయాపూరితాలు. ఇతరుల బాధనుచూస్తే సహించలేవు. మీకు అది వేళాకోళంగా వుంది."

"వేళాకోళం కాదు చంద్రా! నీలాంటి మనసే నాకూ వుంటే ఏమయ్యేదో భగవంతుడా! అనుకుంటున్నాను. అంతే"

"అదేమిటండీ. జాలిమనసు, ఇతరుల బాధలను చూచి సహించలేని మంచిమనసూ వుంటే చెరుపా?"

"నాలాంటివాడికి చెరుపే"

"ఏం?"

"ఈ డాక్టరు వుద్యోగంలో అలాంటి దయాహృదయమువుంటే ఏమీ జరుగదు. ఆపరేషన్లు చేసేటప్పుడు అరె వీడి పొట్టకోసివేస్తున్నామే, వాడి కాలు తీసివేస్తున్నామే, అనుకుంటే మేము ఏమి పనులు చేయగలం?"

"అబ్బబ్బ! అలాంటిమాటలు చెప్పకండి. ఇంతకూ మీది చాలా కఠిన హృదయమని మీరు చెబుతున్నారు"

"అది వేరే విషయంలే! ఇంటిలో వున్నప్పుడు నన్ను నీవు మార్చివేస్తున్నావుగా"

"నేను మార్చడమేమిటండోయ్?"

"ఇప్పుడు చూడు. నీ ముఖంలో విచారరేఖలు అలుముకోవడంతోనే నా మనసు కరిగిపోయింది"

"అంటే నేను రాకముందు మీరు చాలా కఠినులన్నమాట"

"కాదులే"

"కాదులే ఏమిటి? నిజమే వదినా. నీవు రాకముందు నన్ను చావగొట్టేవాడుమా అన్నాయ్. నీవు వచ్చేక మనసుమారింది కాబోలును. ఇప్పుడు కొట్టడంలేదులే. టాటా!" అంటూ సైకిలుమీద కూర్చుని మెట్టుపై కాలు ఆని నిలచిన శేఖరం, కాలుతో సైకిలును ఒక్కత్రోపుతోసి ముందుకు సాగిపోయేడు.

శంకరం, చంద్రావతి నవ్వుకున్నారు.

* * *

అనుకున్న ప్రకారం శేఖరాన్ని తీసుకుని మిత్రురాలు కాంత ఇంటికివచ్చింది చంద్రావతి. చంద్రావతి వెళ్ళేసరికి కాంత ఈజీ చెయిర్ లో కూర్చుని ఏదో ధ్యానంగా ఆలోచిస్తున్నట్లు కూర్చునివుంది. రేడియో తగ్గుస్థాయిలో ఏదో హిందీపాటను వినిపిస్తూవుంది. చంద్రావతిని చూడగానే కాంతహృదయం ఆనందంతో పరవళ్ళుత్రొక్కుతున్నట్టుగా ముఖంలో స్పష్టంగా తెలుస్తూవుంది. ఎదురుగావచ్చి గట్టిగా కౌగలించుకుంది.

"వచ్చేవా చంద్రా! రావేమో అనుకున్నాను."

"రావని ఎందుకనుకున్నావు?"

"మన ఇష్టంకాదుగా. ఇప్పుడు మనం పరాధీనలం."

"అయినా మీ బావగారు నాయిష్టానికి వ్యతిరేకంగా నడవరులే."

"అదృష్టవంతురాలవు చంద్రా! మతిలేనిదాన్ని. నిలబెట్టే మాట్లాడుతున్నాను. రా! కూర్చో. ఈ అబ్బాయి మీ మరదికాదూ."

"ఔను"

"రా నాయనా! కూర్చో. కూల్ డ్రింకు కావాలా?"

"అక్కరలేదండి"

రేడియోట్యూన్ పెద్దదిచేసి, ఫేన్ ఆన్ చేసి లోపలకు వెళ్ళింది కాంత. ఇంటిలో ఎక్కడచూచినా ఖరీదైనవస్తువులు గోచరిస్తున్నాయి. లక్ష్మి తాండవిస్తోందా ఇంటిలో. అయినా కాంతకు మనశ్శాంతి ఎందుకులేదో చంద్రావతికి అర్థంకాలేదు. కాంత చాలా చిక్కిపోయింది. ముఖం పాలిపోయినట్లు వుంది. అయినా దానికి కారణం మరొకటి కూడా కావచ్చు. కాని ఆమె ఎందుకో బాధపడుతున్నట్లు స్పష్టంగా తెలుస్తూనేవుంది. వారి దాంపత్యంలో ఏదో లోపం వుండవచ్చు. ఆ లోపాన్ని ఎలా సరిచేయాలి? కాంత జీవితంలో ఆనందం ఎలా కలిగించాలి? అనే ఆలోచనల్లో మునిగింది చంద్రావతి.

ఒక ట్రేలో రెండుకప్పుల కాఫీ. రెండు వెండిప్లేట్లలో బ్రెడ్, జామ్, బటర్ తీసుకువచ్చి ముందుపెట్టింది కాంత. 'ఇంతత్వరగా కాఫీ ఎలా తయారయింది? మేం వస్తామని కలగని ముందుగానే ఏ ఫ్లాస్కులోనో పోసివుంచేవా?

"మీరువస్తారని నాకునమ్మకంలేదు. ఎందుకంటే మీ డాక్టరుగారు పర్మిషను ఇవ్వరని నా భయం. ఏదో మనసులో బాధకొలదీ రమ్మని వ్రాసేనేగాని, తీరా వ్రాసేక ఎందుకు వ్రాసేనా అని బాధపడ్డాను. ఇంతకూ కాఫీ ఫ్లాస్కులో పోసింది, వారు వచ్చేవేళ కావస్తోంది. వారికని ఫ్లాస్కులో పోసివుంచేను."

"మరి రెండు కప్పులు వుంది?"

కాంత సన్నగా నవ్వింది.

"రెండవకప్పు నాకొరకు. వారి ఎదురుగా నేనుకూడ త్రాగితేగాని వారు త్రాగరు."

సిగ్గుతో తలవంచుకుంది. ఆ ముఖంలో ఏవో మధురభావాలు మెలిగి క్షణంలోమాయమైపోయేయి.

"అన్నీ బాగానేవున్నాయి కాని..."

---

ఒక మేష్టారికి ఒకసారి ఒక ఉత్తరం వచ్చింది. తెరచి చూస్తే అందులో ఫూల్ అని వ్రాసివుంది. మరేమి లేదు.

మరునాడు క్లాసులో మేష్టారు ఇలా అన్నారు. "మామూలుగా నాకు తెలిసినంతవరకు కొన్ని ఉత్తరాలలో విషయాలు వ్రాసి సంతకం మర్చిపోతూఉంటారు. కాని నాకు నిన్న ఒక ఉత్తరం వచ్చింది. ఎవడో కుర్రాడు పాపం! విషయాలు వ్రాయటం మర్చిపోయి సంతకంమాత్రం చేసివంపాడు." ★

ఎస్. ఎ. హబీబ్.

---

శాంతను వద్దని వాదించింది చంద్రావతి. మరదిని చూపించి. తరువాత మాట్లాడుకో వచ్చునని సంజ్ఞ చేసింది. టిఫిని చేయడంలో నిమగ్నుడైన శేఖరం ఇదేమీ గమనించలేదు. కాఫీ ఫలహారాల అనంతరం శేఖరం బెడ్రూములోనికి వెళ్ళేడు. ఇంతలో మోటార్ సైకిలు ఇంటి ముందు ఆగినచప్పుడయింది.

"ఎవరు?" అంది చంద్రావతి.

"మీ మరదిగారు"

"దానిని ఎప్పుడు కొన్నారు?"

"ఈ మధ్యనే"

"వ్యాపారంలో మంచిలాభాలు వస్తున్నట్లున్నాయి."

"ఔనండి. మా శాంతి వచ్చినప్పటినుంచి మాకు మంచిలాభాలు వస్తున్నాయి. మీరు ఎప్పుడువచ్చేరు?"

నవ్వుతూ ప్రవేశించాడు సత్యదేవ్. చంద్రావతి లేచినుంచుంది శాంతతో బాటు.

'కూర్చోండి. కూర్చోండి. నేనుకూడా కూర్చుంటున్నాను" అంటూ కుర్చీలో కూర్చున్నాడు.

"కూర్చో శాంతా! మీరు కూడ కూర్చోండి" అన్నాడు చంద్రావతి నుద్దేశించి. కాని చంద్రావతి కొంచెం బిడియ పడింది.

'మీరు కూర్చోవాలి. లేకపోతే నేను నాగదిలోనికి వెళ్ళిపోతాను. చదువుకున్న మీరుకూడా సిగ్గుపడితే ఎలా?" చిరునవ్వు నవ్వేడు. చంద్రావతి అతని ముఖంలోనికి ఒకసారిచూచి నవ్వుతూ మరో కుర్చీలో కూర్చుంది.

'ఇప్పుడు చెప్పండి. మా డాక్టరు అన్నగారు వచ్చేరా?"

"లేరండి. వారికి పేషెంట్లతోనే సరిపోతుంది."

"ఔనండి, ఏదో వ్యాపకంలో ప్రవేశించక కాళీగా ఉంటూ వుండేరు. శాంత కూడ మిమ్మల్ని చూడాలనివుందని ఒక్కసారి తీసుకువెళ్ళమని అడుగుతూ వుంది. కాని నాకు కాళీలేకపోతోంది. పోనీ తనే వెళ్ళమంటే వెళ్ళదు. రెండురోజులు లక్ష్మి చేత క్యారియరు తెప్పించుకుతింటానంటే వినదు."

శాంత ఎందుకో సాభిప్రాయంగా చూచి నవ్వలేక నవ్వింది.

"సరే మీరు ఇప్పుడే వచ్చినట్లున్నారు. విశ్రాంతి తీసుకోండి. శాంతా! నేను స్నానంచేసి క్లబ్బుకు వెళ్ళిపోతాను. మీ ఇద్దరూ సినిమాకు వెళితే వెళ్ళండి" అంటూ కుర్చీలోనుంచి లేచి "లక్ష్మి! స్నానానికి నీళ్ళు పెట్టు" అంటూ గట్టిగా కేక వేసేడు.

"లక్ష్మి ఇంకా రాలేదండి! నేనే పెడతా"



రెమి హాస్య నాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోన్—41.72 మీటర్లు మీద సా|| 6-30 నుండి 6-45 గం||లవరకు వినండి.


సుఖజీవిత సేవ
భారత "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.
"మేల్ మాయిల్ మందు"
ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠురోగనివారిణి
భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్యౌవనమిచ్చు అద్భుత సంజీవి మేహరోగ నివారణ మాత్ర, లేహ్యము.
డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు
5/22, మేల్ మాయిల్. (P. O.) (N. A. Dt.) S. India.

# అసలు రహస్యం

అంటూ శాంత లేచివెళ్ళి స్నానాలగదిలో నీళ్లు పెట్టివచ్చింది.

"ఇదివరకు చంద్రా!" అంది తిరిగివచ్చిన శాంత.

చంద్రావతికి అర్థం కాలేదు.

"లక్ష్మి ఎవరూ?"

"పనిపిల్ల! పద్దెనిమిది సంవత్సరాలుంటాయి. ఎర్రగా బొద్దుగా వుంటుంది. దాని బట్టలు చూచి బీదపిల్ల అనుకోవాలి గాని లేకపోతే గొప్పవాళ్ళ పిల్లలా వుంటుంది. ఆయనకు ప్రతిది అదే చేయాలి. ఇప్పుడు చూచేవా! ఎదురుగావున్న నన్ను విడిచి "లక్ష్మీ! లక్ష్మీ!" అంటూ కేక లేస్తున్నారు."

"ఒకవేళ నిన్ను కష్టపెట్టకూడదనే వుద్దేశంతో అలాచేస్తున్నారేమో"

"నీళ్ళు పెట్టడంకూడ ఒక కష్టమేనా చంద్రా! తన భర్తకు సేవచేయడంకంటే స్త్రీకి కావలసిందేమిటి చెప్పు. ఇదంతా పెద్దగాథ. నిరు క్లబ్బుకు వెళ్ళిపోయిన తరువాత చెబుతా."

ఇంతలో లక్ష్మి వచ్చింది. అంతకుముందు శాంత చెప్పివుండకపోతే నిజంగా ఎవరో పెద్ద కుటుంబీకులపిల్ల అనుకునివుండేది చంద్రావతి. గుండ్రని ఎర్రని ముఖం, నున్నగా దువ్విన నిగనిగలాడే నల్లనిజుట్టు. అన్నింటికంటె ముఖ్యంగా చంద్రావతిని ఆకర్షించినవి ఆమె విశాలమైన అందమైన కళ్ళు.

వస్తూనే తడబడుతూ "అమ్మగారు! ఆలస్యమైపోయిందండి!" అంది భయంతో.

"ఫరవాలేదులే! అయినా ఈరోజు మాత్రం ఆలస్యంగా వచ్చేవేం. రోజూ అయ్యగారు వచ్చేసరికల్లా తయారయ్యేదానివి?"

"అమ్మకు బాగుండలేదండి వంట్లో"

ఇంతలో సత్యదేవ్ స్నానాలగదిలో నుంచి బైటికివస్తూ "ఎవరికి లక్ష్మీ?" అన్నాడు.

"మా అమ్మకు బాబూ! నాలుగురోజుల నుంచి జ్వరం!"

"మరి నాతో ఎందుకు చెప్పలేదు?"

లక్ష్మి మాట్లాడకుండా తలవంచుకు నిలబడింది.

"సరే నేను క్లబ్బుకు వెళ్ళేటప్పుడు అలా వెళ్ళి చూచి అవసరమైతే డాక్టరును తీసుకువెళ్ళి మందు ఇప్పిస్తానులే. నీవేమీ భయపడకు. ఇక్కడి పని త్వరగా ముగించుకుని వెళ్ళు" అంటూ గదిలోకి వెళ్ళిపోయేడు.

ఈసంభాషణ జరుగుతున్నంతసేపూ శాంత ముఖంలో రకరకాల భావనలు గ్రహించగలిగింది చంద్రావతి. లక్ష్మితో అంత ఆప్యాయంగా మాట్లాడుతున్నారనే ఈర్ష్య, చంద్రావతి ఏమనుకుంటుందోననే సిగ్గు, అంత సిగ్గులేకుండా ఆమెతో తన భర్త మాట్లాడుతున్నందుకు ఆమెపై కోపం. ఇన్ని రకాల భావనలు చంద్రావతి ఆమె ముఖంలో చూడగలిగింది.

ఇంతలో గదిలోనుంచి సత్యదేవ్ కేక "లక్ష్మీ"

"బాబూ."

"ఈ గదిలో ఇంత ధూళివుందేం. ఇంకా వూడవలేదూ?"

"లేదండి. వస్తున్నా"

హడావిడిగా వెళ్ళిపోయింది చీపురు తీసుకుని లక్ష్మి. ఈ తతంగం చూస్తున్న చంద్రావతికి మనస్సులో ఏమో కలికివల్లయింది.

"శాంతా ఒక్కసారి ఇలా వచ్చి వెళతావా?"

ఏదో ప్రాధేయపడుతున్నట్లు పిలిచేడు సత్యదేవ్. శాంత లేచివెళ్ళింది.

"బీరువాలో నా సిల్కులాల్చీ కనపడడం లేదే.

"ఎందుకు కనబడదు. సరిగా చూడండి. మీకు ఎదురుగావున్న వస్తువే కనిపించదు."

"ఒక్క నువ్వు తప్ప.

"నేనుమాత్రం కనిపిస్తున్నానా?" వెటకారంగా అంది శాంత.

"హనుమంతుడు నిజంగా నీవంటే అంత భక్తిగా వుంటున్నాడా లేక అంతా నటనా? అని ఆ శ్రీరామచంద్రులవారికే ఒకసారి అనుమానం వచ్చి......"

"అదిగో చెప్పడం మొదలు పెట్టేరు చమత్కారపు కథలు."

"అదికాదు వినుమరి! వచ్చి...హనుమంతుడు నిద్రపోతున్న సమయంలో దగ్గరగా వచ్చేడట శ్రీరాముడు. అప్పటికే ఆయనకు రామా...రామా అని వినిపిస్తోందిట. అరే ఆంజనేయుడు నిద్రిస్తున్నాడుగదా ఈశబ్దం ఎక్కడినుంచి చెప్మా అని శ్రీరాముడు శ్రద్ధగా వింటే ఆంజనేయులవారి శరీరంపై వుండే రోమాలు సైతం 'రామా, రామా' అంటున్నాయట. అప్పుడుగాని శ్రీరామునికి నమ్మకం కలుగలేదట."

"అందుచేత ఇప్పుడు మీరు చెప్పేదేమిటి?"

"నేనుకూడ ఆంజనేయులవంటివాడనని"

"ఇక చాలించండి. మీరు నిద్రపోయేటప్పుడు గుర్ గుర్ అన్న గురకతప్ప మరేమీ వుండదు" నవ్వుతూ జవాబిచ్చింది శాంత.

"అంగుళంలోనేవుంది తమాషా. పగటి వేళ 'శాంత అనే రెండు అక్షరాలు. రాత్రిపూట మూగభావంలో 'గుర్' అనే రెండు అక్షరాలుగా మారిపోతాయి.'

"ఇక చాలు బాబూ మీతో వాదించి నేను నెగ్గింది ఎప్పుడు? చంద్రావతి ఒక్కర్తె కూచునివుంది, ఇదిగో మీ లాల్చీ — ఇక వెళ్ళండి."

"మరి మీరు ఏ పిక్చరుకు వెళతారు?"

"ఎందుకు తమరు ఆలస్యంగా ఇంటికి దయచేద్దామనా? మాకు పిక్చరూ అక్కరలేదు. మాస్వంత కథలు చెప్పుకుంటే అవే మాకు పిక్చర్లకన్న బాగుంటాయి,"

"సరే నీయిష్టం"

"అయినా మీరు లేకుండా నే నెప్పుడైనా పిక్చరుకు వెళ్ళేనా చెప్పండి?"

"అంటే నీవు లేకుండా నేను వెళ్ళినట్లు"

"అలా అంటున్నానా లేదుగా! కాని ఇద్దరమూ కలిసివెళ్తేనే సినిమా బాగుంటుంది."

"అంటే సినిమాలో నాయికా నాయకులు ఒకరి ముఖాలు మరొకరు ఆశగా చూచుకుంటున్నప్పుడు మనంకూడా..."

"ఇక వద్దు బాబూ, మీతో మాట్లాడితే ఎప్పుడూ విపరీతార్థాలే తీస్తారు" అంది నిష్ఠూరంగా.

"నాతో మాట్లాడడం నిజంగా బాధగా వుందా శాంతా?" ఎంతో జాలిగా అడిగేడు సత్యదేవ్.

"అదే తమాషాకు అన్నానండి. మీతో సరదాగా ఇలా మాట్లాడడం అంటే నాకు ఎంతో ఇష్టం" అంటూ కుర్చీలోనుంచి లేచింది శాంత!

"ఆగు ఆగు! సిల్కు లాల్చీ నలిగిపోతుంది"

"నేనేమీ మీదగ్గరికి రావడంలేదు. నా స్నేహితురాలివద్దకు వెళ్ళిపోతున్నాను" అంటూ బైటికివచ్చి ముసి ముసి నవ్వులు నవ్వుతూ వెనక్కి వెళ్ళిపోతున్న చంద్రావతి దగ్గరకు త్వరగా నడిచివెళ్ళి "దొంగమొద్దావా ఇంకా నీకు ఈబుద్దులు పోలేదే..." అంటూ వీపుమీద ఒక్కటి చరిచింది. చంద్రావతి పకపకా నవ్వింది.

"అది కాదు శాంతా! నీవు పూర్తిగా చెప్పకపోయినా, వచ్చిన ఇంతసేపట్లోనూ మీ ఇద్దరి మధ్య కొంచెం అభిప్రాయ భేదాలువున్నాయని తెలుసుకుని అసలు మీ సంభాషణ ఎలా సాగుతుందోనని చాటు నుంచి విన్నానంతే"


ఇంతలో సత్యదేవ్ బైటికి వెళుతూ, 'శాంతా! నేను వెళుతున్నాను" అని కేకవేసి వెనక్కి తిరిగి ఒక చిరునవ్వు విసిరి ముందుకు సాగిపోయేడు. అంత మధురమూర్తిలా కనిపిస్తున్న అతనిలో ఏమి లోపం శాంతికి దుర్గోచరమైనదో తెలుసుకోవడానికి చంద్రావతి ఆతృత పడింది. ★

(మిగతా వచ్చేవారం)

---

టీచరు: ఒరేయ్! ఒక మామిడికాయలో నీవు 2/3 వ వంతు యిచ్చావనుకో. ఇంక ఎంతభాగము మిగుల్తుంది?

ఒకపిల్లాడు (గబుక్కున లేచి): మామిడి టెంక మిగుల్తుంది సార్. ఎస్. ఎ. హబీబ్.




(గతసంచిక తరువాయి)

స్నేహితురాం(డిద్దరూ చెరియొక కుర్చీలోనూ ఆసీనులయ్యారు.

"ఇప్పటికి తీరిక అయింది. ఇక నన్ను అంత అర్జంటుగా ఎందుకు రప్పించేవో చెప్పు" అంది చం(ద్రావతి.

అప్పటివరకూ నవ్వుతూవున్న శాంత ముఖంలో ఒక్కసారి విషాదరేఖలు ఆవరించేయి. ముఖం (కిందికి దించుకొని చెప్పడం మొదలుపెట్టింది.

"మా మొదటికలయిక రోజూనే మావారంటే నాకెంతో (పేమకలిగింది. మొదటి మూడురా(త్రులలోనే మాకు జన్మాలబాంధవ్యం మా యిద్దరికీ కలిసిపోయింది. ఇక్కడకువచ్చిన తరువాతకూడా, వారిది స్వంతవ్యాపారం కావడంవల్ల, ఎక్కువకాలం చమత్కారంగా కబుర్లుచెబుతూ నాదగ్గరే వుండిపోయేవారు. మనక పెద్దవారెవ్వరూ లేకపోవడంవల్లనూ, ఇంత ఇంటిలోనూ మేమిద్దరమే వుండడంవల్లనూ, ఆటలతోను పాటలతోను ఆనందిస్తూ వుండేవాళ్ళం. అలాంటి అందమైనభర్త, అనురాగవ్యాపియుతు, ఆనందాలపంట నాకుభర్తగా లభించినందుకు నేనెంతగానో మురిసిపోయేదాన్ని. కాని నా ఆనందం ఎక్కువకాలం నిలువలేదు. అంతకుముందు ఎలావుండేవారో నేను గమనించలేదు. కాని - కొన్నాళ్ళకు ఈ దాసీపిల్ల లక్ష్మితో వారు ఆప్యాయంగా మాట్లాడుతున్నట్లు తెలుసుకున్నాను."

"అది దయకావచ్చు లేక స్వార్థం కావచ్చు. కాని మావారు ఆమెతో అంత చనువుగా (ప్రవర్తించడం, అదివున్నంతసేపూ దానికే పని చెప్పడం మా స్త్రీ నాకేమో బాధగావుండేది. ఈ విపరీతం ఇంతకుముందేవుందని, నేనే ఆలస్యంగా (గ్రహించేనని నేను బాధపడజొచ్చేను. ఒకసారి వుదయమే లేచి వారికి కాఫీ చేయడానికి నేను వంటగదిలోనికి వెళ్ళిపోయేను. ఇంతలో లక్ష్మి ఎప్పుడు వచ్చిందో, చీపురుపట్టుకుని వారున్న గదిలోనికి వెళ్ళిపోయింది. అప్పటికే వారు లేచి, ముఖమైనా కడుక్కోకుండా కుర్చీలో పడుకుని పేపరు చూస్తున్నారు. వంటగదిలో నుంచి లక్ష్మి ఈ గదిలోనికి రావడం చూచి నేనిక అక్కడ నిలబడలేకపోయేను. సరాసరి గదిద్వారందగ్గరకు వచ్చేను. లోపలి మావారిగొంతు వినపడడంతో (పక్కనే నుంచున్నాను వినడానికి.

"సుబ్బులు ఎలావుంది లక్ష్మీ"

"అలాగేవుంది బాబూ, తలపోటు ఎక్కువగావుంది."

"అలాగా, మీ అమ్మగారి నడిగి ఆస్ప్రో బిళ్ళలు తీసుకెళ్ళు"

"అలాగేనండి"

వారు దానివైపు చూస్తూ "నీకు బట్టలు చాలడంలేదా లక్ష్మీ" అన్నారు.

అది సిగ్గుతో భుజంమీద కనిపిస్తున్న చిను

# ఆయుర్వేదౌషధములు.

శాస్త్రీయముగాను నమ్మకముగాను తయారుచేయు సంస్థ.

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.

చింతలూరు.

ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.

హైదరాబాదు బ్రాంచి : 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్.
సికింద్రాబాదు బ్రాంచి : 7-2-148 హిస్సాముగంజి పాత పోలీసుస్టేషను ఎదుట.





## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్యాప్తునుగురించిన్నీ మీరు తెలుసుకోవగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము పొందుటకు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోర్కాస్టు మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయుండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.



# అందమునకు ఆరోగ్యమునకు వసంత్ సబ్బులు




వసంత్ సోప్ వర్క్సు లిమిటెడ్,

వసంత్ నగర్ :: మదరాసు.


గును పనిచేసేటప్పుడు తలవంచుకుని నెమ్మదిగా "లేదండి" అంది.

"సరే నేను తీసుకువస్తాలే" అన్నారు.

ఈ సంభాషణ విన్న నేనిక అక్కడనిలువలేకపోయేను. నా శరీరంపై తేళ్లు ప్రాకుతున్నట్లు అనిపించింది. రెండు అంగల్లో గదిలోనికి వెళ్ళేను. వారు నవ్వుతూ "కాంతా! లక్ష్మికి రెండుఅప్పొడిబిళ్లలుఇచ్చిపంపించు" అని ఎంతో అమాయకంగా నవ్వుతూ గదిలోనుంచి బైటికి వెళ్లిపోయేరు.

నాకు ఎంతో కోపం వచ్చింది. అయినా ఆకోపాన్ని చూపించే సహసంనాలో లేకపోయింది.

"లక్ష్మి! రేపటినుంచి అయ్యగారులేచి బైటికి వచ్చేవరకూ నీవు చీపురుతీసుకుని లోపలకు వెళ్లడానికి వీలులేదు."

"అలాగేనండి"

"నీపనులు త్వరగా చేసుకుని వెళ్లిపో"

"సరేనమ్మ"

"ఇక ఆరోజుకు వారిద్దరూ మాట్లాడుకోవడానికి అవకాశం లేకుండా చేసేను' ఆ సాయంత్రం వారు వచ్చేసరికల్లా లక్ష్మిని పంపించి వేసేను, వారు రాగానే నాతో మామూలుగా కొంతసేపు సరదాగా కబుర్లు చెప్పేరు. లక్ష్మి గొడవ ఇక లేదుగదా అని నేను అనుకుంటూ వుండేసరికల్లా "కాంత లక్ష్మి కనపడదేం" అన్నారు.

"నా మనసు చివుక్కుమని పోయింది. హరి భగవంతుడా! నా భర్త హృదయ సామ్రాజ్యానికి ఏకైక అధికారిణిని కావాలనుకున్న నాకు ఈ లక్ష్మి పెనుభూతంలా దాపురించిందే అనుకున్నాను. వారినిమాటల్లో నుంచి, హాస్యాల్లో తేల్చి, లక్ష్మి సంగతి జ్ఞాపకం లేకుండా చేసినే అన్న నాగర్వం నిమిషంలో తునాతునకలై పోయింది.

"మాట్లాడవేం కాంతా"

"వచ్చి వెళ్ళి పోయిందండి."

"అంత త్వరగా వెళ్ళి పోయిందేం ఈ రోజు"

నా అంతర్యంలో అగ్నిపర్వతం రగులుతున్నట్లు మావారు గ్రహించలేదు. "ఎందుకు వెళ్ళి పోయిందో నాకేం తెలుసు?" వినురుగానే అన్నాను. వారునవ్వుతూ "ఇంటిపేరు కనురివారు ఇంటిలో గబ్బిలాల కంపులాగ పేరు కాంతగాని నీ ముక్కుమీద వుంది కోపం" అని నవ్వుతూ నా బుగ్గమీద చిటికవేసి గదిలోనికి వెళ్ళిపోయేరు. ఆ మరునాడు ఆఫీసుకు వెళుతూ 'లక్ష్మిని సాయంత్రం నేను వచ్చేవరకూ వుంచమను' అంటూ వెళ్ళిపోయేరు. కాని ఈరోజు కూడ దానిని పంపించి వేసేను. సాయంత్రం చేతిలో ఏదో

పార్సెలు తీసుకువచ్చి, రాగానే "లక్ష్మి ఏదీ?" అని ప్రశ్నించేరు

"వెళ్ళిపోయింది"

"ఖండమని చెప్పమన్నానుగా"

"మరచిపోయేను"

మాట్లాడకుండా గదిలోనికి వెళ్ళిపోయేరు. ఆరాత్రి నేను మెలకువగానే వున్నాను. నన్ను పలకరించాలనీ నవ్వించాలనీ వారు ఎన్నో ప్రయత్నాలు చేసేరు. ఎందుకో అర్థం కానట్టు అమాయకంగా ముఖంపెట్టి ఆఖరికి మంచంమీద నిద్రపోయేరు. అంతవరకూ వారి ముఖాన్ని సరిగా చూడ బుద్ధివెయ్యలేదు నాకు. వారు నిద్రిస్తున్నట్లు తెలుసుకొని ముఖంలోనికి చూసేను. ప్రశాంతంగావుంది వారిమోము. ముఖంలో అమాయకత్వం వుట్టిపడుతోంది. ఇంత అమాయకమైన ముఖం వెనుక ఎంతమోసంవుంది? ఆ దాసీదాన్ని ప్రేమిస్తే దానితో నేవుండకపోయేరా? నన్నెందుకు పెళ్ళాడేరు, నా హృదయానికి ఇంత క్షోభ ఎందుకు కలిగించాలి? అనుకుంటూ అప్రయత్నంగా కంటబడిన టేబిలుపైన వున్న పార్సెలు మెల్లిగా విప్పిచూసేను. అందులో రెండు ఖరీదైన చీరలు రెండు జాకెట్టు గుడ్డలు వున్నాయి. నా హృదయం భగ్గున మండిపోయింది. దుఃఖం పొంగివచ్చింది. ఏం వాంతలేదు ఇవిదానికే! ఆగలేక కుర్చీలో పడుకుని కళ్ళు మళ్ళి ఏడ్చేను. ఎప్పుడు నిద్రపట్టిందో తెలీదు. వారు మెల్లగా చేయిపట్టుకొని మంచంమీదకు తీసుకువెళుతూంటే ఒక్కసారిగా కళ్ళు తెరచి మంచంమీద పడుకొని మళ్ళీ నిద్రలో మునిగిపోయేను. "కుర్చీలో పడుకుంటే మెడ నొప్పి పెడదూ" అని వారు అంటున్న మాటలు నాకు అస్పష్టంగా వినిపించేయి, ఆ నిద్రమత్తులో!

తెలవారక ముందుగా నాకే మెలుకువ వచ్చి చిరాకుగా లేచిపోయేను

'అడుగువచ్చేవనుకోకు కాంతా! ఒక్క సందేహం" అంది చంద్రావతి.

"అడుగు"

"అప్పుడు మీ ఇద్దరి మధ్య వుండే అనురాగంలో భేదమున్నట్లు నీకేమైనా తోచిందా?'

'లేదు చంద్రా! అదే విచిత్రం. వారికి నాయందు ఎప్పటి అనురాగమే. ఎప్పటి చాపల్యమే! ఎప్పటి అనురాగ హృదయమే. కాని నేనే అదంతా నటనగా భావించి ఎప్పటిలా వుండలేకపోతున్నాను."

'సరే! తర్వాత కానియ్యి."

"ఆ మరునాడు ఆపార్సెలులో ఏముందో వారు చెప్పలేదు నేను అడగనూలేదు. ఉదయమే లేచి ఆ పార్సెలు తీసుకుని వెళ్ళిపోయేరు దానిని లక్ష్మికే ఇచ్చినట్లు తరువాత నేను గ్రహించుకున్నాను. మనసులో వున్న కోపాన్నంతా మాటల్లో వెళ్ళగక్కాలనుకున్నాను. కాని వారి అమాయకమైన ముఖంచూస్తే నాకు మాటలు పెగలవు. ఏమిచేయను చంద్రా! ఇదే నా మనసులోని క్షోభ! మదిలోని ఆరాటం! నాకు ఏమీ లోటులేదు. నాకు ఏది కావాలన్నా తెచ్చి ఇస్తారు నాతో ఆనందంగా వుంటారు. కాని ఈ ఒక్క కారణంవల్లనూ నేనే వారితో ముభావంగా వుంటున్నాను. నా ముభావం వారికి ఎంతో బాధను కలిగిస్తున్నట్లు వారి మాటల్లోనూ, ముఖంలోను స్పష్టంగా తెలుస్తూనే వుంటుంది. కాని నేను ఏం చెయ్యను? వారిలో వుండే ఈ ఒక్క లోపాన్ని నేను సమర్థించుకోలేకపోతున్నాను. సహించుకోలేకపోతున్నాను."

కాంత కళ్లలో నీళ్లు తిరిగేయి. గొంతు బొంగురుపోయింది.

"అమ్మగారు! పని అయిపోయిందండి" దూరంగా నుంచుని లక్ష్మి కేక వేసింది.

"సరే వెళ్ళిపో" అంది కాంత.

లక్ష్మి వెళ్ళిపోయింది.

అంతా విన్నాక చంద్రావతి "కాంతా! నీ బాధను నేను అర్థం చేసుకోగలుగుతున్నాను. కాని నీవు మీ వారిని అపార్థం చేసుకున్నావేమోనని నాకు భయంగా వుంది. మీ ఇద్దరి మధ్య వుండే అనురాగమునకు, ఆనందమునకు ఏమీ మార్పు రాలేదని నీవు చెప్పినదే అందుకు నిదర్శనం. కాని నేను వచ్చిన ఈ కొద్దిసేపటిలోనే మీ వారి చర్య నాకు కొంచెం విపరీతంగానే తోచింది. అయినా నీ వేమీ బాధపడకు దీనికి ఏదో మార్గము చూద్దాం"

వంట చేసుకోడానికి టైము అయిందని కాంత లేచింది. చంద్రావతికూడ కాంత వెనుకనే వెళ్ళి, తమ చిన్ననాటి సంగతులు కొన్ని జ్ఞాపకం చేస్తూ కాంతను నవ్విస్తూ వుంది. ఇద్దరూ తమ వయసులను మరచిపోయి చిన్నపిల్లలవలె నవ్వుతూ కేరింతలు కొడుతూ వున్నారు. కొంచెం సేపటికి చీకటి పడింది. కాంత లైటు వేసి తన పనిని సాగిస్తూవుంది.

"అమ్మగారూ!" బైటనుంచి కేక వినిపించింది.

"ఎవరు?"

"నేనండి రాముడిని"

"ఏంరా! ఏమిటి విశేషం"

"లక్ష్మి తల్లి సుబ్బాలుకు చాలా ప్రమాదంగా వుందటండీ. అందుకని అయ్యగారు డాక్టరును తీసుకునివెళ్ళేరట. డాక్టరు ఏవో మందులు వ్రాసియిచ్చి ఈరాత్రి జాగ్రత్తగా ఆ మందులు వాడమని, తెల్లవారినతరువాత వచ్చి చూస్తాననీ వెళ్ళిపోయారట. అయ్యగారు మందులు కొనుక్కునివెళుతున్నారు. వాటిని


LE

అమూల్యమగు మీ జీవితము సౌఖ్యవంతముగా నుండుటకుగాను, రాజవైద్యుల సలహాలు వుచితముగా చెప్పబడును. జయము, రోగసూచనలు చెప్పబడును.

Contact
MADAN MANJARI PHARMACY
JAMNAGAR (SAURASHTRA)
బొంబాయి ఏజెంటు:
Honesty. Tea Depot, opp. Plaza cinem- Dadar, Bombay.



# తరచుగ మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువరుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము. శరీరాన్ని గుల్లచేయకమానదు యీ వ్యాధి. తనబంధంలో చిక్కినవారిని ఆరోజుకారోజు మృత్యువుకు అర్పణ చేయును. ప్రథమదశలో శారీరక మానసిక శ్రమలకు యిబ్బందిపెట్టును, నడుములో నొప్పి, చూపు మాంద్యము, జ్ఞాపకశక్తి తగ్గుట, నరముల బలహీనతతో యీ వ్యాధి మొదలౌను పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి గొంతు నోరు ఎండుట, మరపు, కాళ్ళలో నరముల సంకోచం, శరీరమంతా నొప్పులు, ... కంటిపొరలు, ..., గడ్డలు, ... పుండ్లు, యింకా భయంకర బాధాకరమైన వ్యాధులు మొదలైనవి సంభవించవచ్చును

"వీనస్ చారమ్" మూత్రము నాడి, అనేక వేలమంది తమబాధలనుండి నివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి, "వీనస్ చారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన ఆయుర్వేద విధానప్రకారం అమూల్య ఓషధుల, ... తయారైనది. "అమిత దాహం తగ్గి.... తరచుగా మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 3 రోజులలోనే మీకు ... కొద్ది రోజులలోనే మీకు నవశక్తి ... "వీనస్ చారమ్" కొద్ది ... సులభముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు నిరాహారముతో నుండే అవసరంలేదు రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగుల ఆకలి కలిగించి మిక్కుటంగా ఆహారపదార్థములు తినగలవచ్చును వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును

ధర: 50 మాత్రల సీసా రు. 6-75
ప్యాకింగు పోస్టేజి ఉచితము
లభించు స్థలము:
VenusResearch Laboratory (A. P. W)
P. O Box No. 587, Calcutta.

# అసలు రహస్యం

ఎలా వాడాలో లక్ష్మికి తెలియదనీ, ఈ రాత్రి అక్కడే వుండి అయ్యగారు స్వయంగా మందులు ఇస్తాననీ చెప్పేరండి. అందువల్ల ఆయన రావడానికి వీలు లేదని మీతో చెప్పమని నాకు త్రోవలో చెప్పేరండి"

ఆ మాటలువిని చంద్రావతి నిశ్చేష్టిత అయినది. శాంతిముఖం కోపంతోను, అవమానంతోను ఎరుపెక్కి పోయినది. రాముడు వెళ్ళిపోయేడు. అంతలోనే శాంతిముఖంలోని భావనలు మారిపోయేయి. చంద్రావతి భుజంమీద తల ఆన్చి భోరున ఏడవడం మొదలు పెట్టింది. శాంతను వూరుకోమని బుజ్జగిస్తూ మెల్లిగా కుర్చీలో కూర్చోబెట్టింది చంద్రావతి.

"ఈ విపరీతం ఎక్కడైనా చూచేవా చంద్రా?" దాసీ దాని తల్లికి జబ్బు చేస్తే ఏ ఇంటి యజమానియైనా ఏ సహాయమైనా చేస్తారుగాని ఇలా వాళ్ళ ఇంటికే వెళ్ళి తెల్లవార్లు దానికి వుపచారాలు చేస్తూ వుంటారా? మనిషి ఎంత తెగించిపోయేడు?" అంది శాంత.


"విపరీతంగా వున్నమాట నిజమే"

"అసలు ఈ జబ్బు అబద్ధమేమో కూడాను. అది ఆలస్యంగా రావడం, కారణమడిగితే తల్లికి జబ్బుగావుంది. అనడమూ దానికి వీరు కల్పించుకుని, నేను వెళ్ళి చూస్తాను నీవు త్వరగా వచ్చేయమనడమూ, ఇప్పుడు ఇలా కబురు చేయడమూ చూస్తే ఇది ఒక నాటకంలాగే వుంది. చంద్రా! ఆఖరికి నాకు ఆ విధి ఎలా లిఖించేడో తెలీదు" అంది శాంత కన్నీళ్ళు కారుస్తూ.

కొంతసేపు ఎవ్వరు మాట్లాడలేదు. బైట గాలి గుయ్యిన వీస్తూవుంది. మేఘాలు పట్టినట్లుగా వుంది. మధ్య మధ్య 'ఢం ఢం' అని వురుములు వినిపిస్తున్నాయి. గట్టిగా వీచే గాలికి బేరం వేసిన వీధితలుపులు ఢళ్లున తెరుచుకున్నాయి. చిన్న జడివాన పడుతున్నట్లు గలగల శబ్దం అయింది. ఆరోజు అమావాస్యకావడంవల్ల చిక్కని చీకటులు గాఢంగా నలువైపుల కమ్ముకున్నాయి. తళుక్కున మెరిసిన మెరుపులు ఆ చీకటిలో మరింత అందంగా కనిపిస్తున్నాయి. బైట ఎంత అంధకారంగా వుందో శాంత మనసులోకూడా అంత అంధకారంగావుంది. ఆ చీకటి హృదయంలో తళుక్కున మెరుపులా ఒక ఆలోచన తోచింది.

"చంద్రా! ఇప్పుడు మనం వెళ్ళి అక్కడ ఏమి జరుగుతుందో చూడాలి" అంది శాంత.

చంద్రావతి ఆశ్చర్యంగా ఆమెవైపు చూచింది. ఈచీకటిలో, ఈదురుగాలిలో



చిత్రం : రామచంద్రశెట్టి, ఆద్రా (ప. బెంగాల్)

చిన్నవానలో ఎలా వెళ్ళడం? అనే ఆలోచన కలిగింది చంద్రావతికి.

"భయపడకు చంద్రా! ఇక్కడనుంచి రెండువీధులు దాటి, పార్కు అవతల కనిపించే పూరిండ్లసందుకు వెళితే ఎవరిని అడిగినా వాళ్ళ ఇల్లు చూపిస్తారు. పద! ఆలస్యం వద్దు. మీమరది సినీమాకు వెళ్ళేడుగా. ఇంతలో రాడు. ఏమంటావ్" తొందర చేసింది శాంత.

"సరే! పద! అదీ ఒకందుకు మంచిదే."

వీధితలుపులు తాళంవేసి, బైటపడి రెండు వీధులు దాటేరు ఇద్దరూను. పార్కుదగ్గర ఎవరూ లేరు. చినుకులుపడడం మూలాన్ని కాబోలు వెళ్ళిపోయివుంటారు. పార్కు నాలుగువైపులా చంద్రబింబాల్లా గుండ్రని ఎలక్ట్రిక్ దీపాలు వెలుగుతున్నాయి. 'కీ' అని కీచురాళ్ళు గానం చేస్తున్నాయి, ప్రక్కనున్న గుడిసెవైపునుంచి ఏదో కుక్క అరుస్తోంది.

ఇద్దరూ పార్కు దాటి అవతలకు చేరారు. ఎవరినో అడిగి లక్ష్మియిల్లు తెలుసుకుని అక్కడకు వెళ్ళేరు.

అది ఒక పూరికొంప. పరిసరాలు శుభ్రం చేయబడినట్లున్నాయి. పెంకుటిల్లుగాని, తలుపులుగాని వారికి కనబడలేదు. చప్పుడు చేయకుండా వెళ్ళి ఆ కొంపకు వున్న ఒక్క కిటికీలోనుంచి చూడసాగేరు.

లోపల చిన్నదీపం వెలుగుతోంది. ఒకపక్క మంచంలో లక్ష్మి తల్లి సుబ్బులు పడుకునివుంది. లక్ష్మి ఆమె కాళ్ళదగ్గర కూచుని కాళ్ళు పిసుకుతూంది. సత్యదేవ్ ఏదో మందు గ్లాసులో పోస్తున్నాడు. ఒక వురకున్న ఆమె మంచానికి దగ్గరగా వచ్చుకుని కండ్లు మూసకుంది. రోగి సుబ్బులు జాలిగా మూలుగుతోంది.

శాంత, చంద్రావతుల ముఖాల్లో ఎలాంటి భావనలు వున్నాయో ఆ చీకటిలో వారికి తెలియడం లేదు.

"నేను పొరబడ్డానేమో" అనుకుంది శాంత!

"ఎంత హృదయవిదారకమైన దృశ్యం!" అనుకుంది చంద్రావతి.

"సుబ్బులూ! మందుపోస్తాను నోరు తెరు" లోపలినుంచి సత్యదేవ్ కంఠం వినిపించింది.

"చినబాబు! ఎందుకు మీకీ శ్రమ? ఈ లోకంలో నా ఋణం తీరిపోయింది... ఇక లక్ష్మి బాధ్యత మీదే! ఇన్నాళ్లు నేనే కన్నతల్లినని లక్ష్మికూడా నమ్మింది. నేను ఇన్నాళ్లు ఆ రహస్యాన్ని భరించేను కాని చినబాబూ! ఈ ఆఖరి ఘడియల్లోనైనా అసలు రహస్యం లక్ష్మికి చెప్పి, తేలికపడిన మనసుతో నేను వెళ్ళిపోతాను."

దగ్గువచ్చింది కాబోలు దగ్గలేక దగ్గి గట్టిగా మూలిగింది.

ఈ మాటలు వింటున్న శాంత కాళ్ళు గజగజ వణికేయి. గుండెలు ఎంతో వేగంగా కొట్టుకున్నాయి.

"రహస్యం అంటుంది ఏమిటి?"

మెల్లిగా గొణిగింది చంద్రావతి. ఎవరికీ వినిపించని ఆమాట గదిలో వున్న ఆ కుక్క ఎలా పసికట్టిందో "భౌయ్' మంటూ బైటకి దూకి మొరుగుతూ, శాంత చంద్రావతి వున్న

# ★ అసలు రహస్యం ★

పైకే పరుగెత్తుకు రాసాగింది. తప్పిపోయింది కూడాను.


అనుకోని ఈ సంఘటనకు ఆ ఇద్దరూ కూలిపోయేరు. అసలే చీకటి, వచ్చింది క్రొత్త ప్రదేశం, వున్న చోటు రహస్యం. కుక్క కరవడానికి మీదకు వురుకుతోంది. కాంత భయంతో కెవ్వుమని "ఏమండీ! కుక్క కరుస్తోంది" అని గట్టిగా కేక వేసి, మీదకు వురుకుతున్న కుక్కనుంచి దూరంగా పారిపోడానికి ప్రయత్నిస్తోంది. చంద్రావతి చేతికందిన రాయితీసుకుని కుక్క మీదకు ఆ కటిక చీకటిలో విసురుతోంది.

కేక విన్న సత్యదేవ్ గొంతు ఆనవాలు పట్టి ఒక్క వుదుటున లేచి – "కాంతా!" అంటూ బైటికి పరుగెత్తేరు. అతని వెనకనే లక్ష్మి పరుగెత్తింది... లక్ష్మి పిలుపు విని కుక్క ఆగిపోయి, వూరికే మొరుగుతోంది. సత్యదేవ్ కాంత దగ్గరగా వెళ్ళి ఆమె చేతిని తన చేతిలోనికి తీసుకుంటూ "ఏమిటి కాంతా! ఈ కటిక చీకటిలో ఇక్కడకు ఎలా రాగలిగేవు? ఎందుకు వచ్చేవు?" అన్నాడు. భయంతోను, అవమానంతోను వణికిపోతున్న కాంతకు మాట బైటికి పెగల లేదు.


RATNAMS 'N'-OIL.

అంగవరములు బలహీనత చెంది, చిన్న దనపు తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) మలక పేటబిల్డింగ్స్, ఆజంపూరా మార్కెట్ వద్ద, హైదరాబాద్ (దక్కన్) A.P


57-70

ఏమి సమాధానం చెప్పాలా అనే సమస్య కంటె, గుండెను దిటవు పరచుకోవడమే పెద్ద సమస్య అయింది.

చంద్రావతి కల్పించుకుని "సుబ్బులుకు ప్రమాదంగా వుందనీ, మీరు ఇక్కడే వుంటారనీ కబురు విన్నప్పటినుంచీ, సుబ్బులుకు ఏంతో ప్రమాదంగా లేకపోతే మీరు వుండరనీ ఆమెకు ఎలా వుందో తానుకూడా చూసి తీరాలనీ పట్టుబట్టి నన్ను బలవంతాన తీసుకు వచ్చిరండీ" అంది.

ఆమె సమయస్ఫూర్తికి కాంత 'హమ్మయ్య' అనుకుంది.

"బలే దానివే" అన్నాడు సత్యదేవ్.

"సరేగా! లోపలకు" అంటూ ఆ నలుగురూ లోనికి దారితీసేరు. అప్పటికే ఆయాసం ఎక్కువై పోయింది సుబ్బులుకు. పాలిపోయిన ఆమె ముఖంలో ఆఖరి ఘడియలు సమీపిస్తున్న సూచనలు కనిపించసాగేయి. నలుగురూ ఆమె మంచాన్ని సమీపించేరు. "సుబ్బులూ! నిన్ను చూడడానికి మా కాంత వచ్చింది చూడు" అన్నాడు సత్యదేవ్.

"ఎవరూ?"

"మా కాంత సుబ్బులూ! ఇటుచూడు"

ఆ బక్క చిక్కిన శరీరం ఒకసారి మూలిగింది. మూతలు పడుతున్న ఆమె కండ్లు మెమ్మదిగా బరువుగా తెరుచుకున్నాయి. పుల్లల్లాంటి ఆమె సన్నని చేతులు బలవంతంగా పైకిలేచి నమస్కరిస్తున్నట్లు దగ్గరకు చేరేయి. ఆమె హీనస్వరంతో 'కాంతమ్మగారా! ఆ లక్ష్మిదేవి నా ఇంటికి వచ్చిందా! నే నెంత అదృష్టవంతురాలను!' ఆమె ముఖంలో ఏదో జీవకళ ఆవహించింది. ఆమె హృదయం ఆనందంతో పరవళ్లు తొక్కుతున్నట్లు సూచనలు ముఖంలో అస్పష్టంగా కనిపించి అంతలోనే అదృశ్యమై పోయేయి. ఆయాసం హెచ్చింది.

"చిన బాబూ! అమ్మగారుకూడా సమయానికి వచ్చేరు. నా అంత్య సమయంలో ఈ రహస్యం ఎంతో బరువుగా నా గుండెల మీద కూర్చుంది. అమ్మగారికి ఆ రహస్యం చెప్పి వేయండి" వెక్కిళ్లు వచ్చి మాటలు ఆగిపోయేయి. సత్యదేవ్ ప్రక్కనే ఉన్న నీళ్లను గరిటెతో ఆమె నోటిలో పోయమని లక్ష్మికి సంజ్ఞ చేసేడు. లక్ష్మి రెండు గరిటెలు పోసింది.

"అలాగే చెబుతాను సుబ్బులూ! ఇక లక్ష్మి బాధ్యత నాది".

సత్యదేవ్ మాటలు ఆమె వీనులకు సోకేయో లేదో తెలియదు. లక్ష్మిపోసిన నీళ్లు ప్రక్కలనుంచి జారిపోయేయి. సుబ్బులు కళ్ళు శాశ్వతంగా మూసుకుపోయేయి. వాడమాచిన చేతిని క్రిందికి దించుతూ వెక్కి వెక్కి ఏడ్చాడు సత్యదేవ్. లక్ష్మి బావురుమంది. అప్పటికే కాంత చంద్రావతులకు ఆ దృశ్యం చూచినప్పటినుంచి కన్నీరు కారుతూనే వున్నాయి. ఏడుస్తున్న లక్ష్మిని చేయిపట్టుకు లేవదీసింది చంద్రావతి. లక్ష్మి ఏడుపువిని ప్రక్కగుడిసెలనుంచి ఇరుగు పొరుగులు వచ్చేరు. శవ దహనానికి ఏర్పాటులు చేసేరు సత్యదేవ్. తరువాత లక్ష్మిని బలవంతంగా కాంతిచంద్రావతులు రెండుచేతులూ పట్టుకొని బండి ఎక్కించి ఇంటికి తీసుక వచ్చేరు.

"ఇందులో ఏదో రహస్యముంది. నీవు అనవసరంగా మీ వారిపై కోపగించుకోక మెల్లిమీద ఆ రహస్యమేదో తెలుసుకో. తరువాత నీకు ఇష్టమైతే నాకు వ్రాయి. లేకపోతే సురల మనం కలుసుకున్నప్పుడు చెబుదువుగాని. అనవసరంగా బెంగ పెట్టుకోవద్దు.

"మీ వారికి నీవంటె ఎంతో ప్రేమ అని నేను తెలుసుకున్నాను" అని చెప్పి ఆ మరునాడు చంద్రావతి వెళ్ళిపోయింది.

* * *

ఆ మధ్యాహ్నం.

"కాంతా! లక్ష్మి భోజనం అయిందా?"

"లేదండి. పెట్టిన అన్నం పెట్టినట్టేవుంది.

"ఏడుస్తూ వుందా?"

"ఔను"

"కొంచెం తినేటట్లు చూడు కాంతా"

"క్షమించండి. అంత ఓపికం నాకు లేదు."

"నీకంత కోపం ఎందుకు కాంతా?"

"..............."

"లక్ష్మి ఎవరనుకుంటున్నావు?"

"నా పాలిట శని అనుకుంటున్నాను"

"పొరబాటు కాంతా! లక్ష్మి నా చెల్లెలు. నా తండ్రే ఆమె తండ్రి. నా రక్తం ఆమె రక్తం ఒక్కటే. అందుకే నాకు ఆమెపై అంత ఆప్యాయత! ఆమె సుఖంకోరకు నా తహతహ!" మాటలు బొంగురుపోయి సత్యదేవ్ కళ్లనుంచి నీరు కారిపోయింది.

తనభర్త తన ఎదురుగానే ఇలా చిన్నపిల్లవానివలె కన్నీరు కార్చడం చూచి కాంత హృదయం ద్రవించుకుపోయింది. 'ఆమె నా సోదరి.'అని అతడు చెప్పిన వెంటనే తన వర్తనకు ఆమెలో పశ్చాత్తాపము ప్రజ్వరిల్లింది. అతని ప్రక్కన కూర్చుని తనపవిట చెంగుతో కన్నీరు తుడుస్తూ "క్షమించండి నేను పొరబాటుగా భావించేను."

"అది నీ పొరబాటు కాదు కాంతా! నాది! నా కుటుంబ గౌరవానికి సంబంధించిన ఒక రహస్యాన్ని నీకు తెలియకుండా చేయాలని ప్రయత్నించి నీ అపోహలకు,

అనుమానాలకు గురిఅయ్యేను. కాని నీవద్ద దాచి ప్రయోజనంలేదు. ఆ రహస్యాన్ని ఇప్పుడు నీకు చెబుతాను" అంటూ లేచి సత్యదేవ్ బీరువా తాళంతీసి, ఏదో మూల సన్న జటను నొక్కగానే అడుగుభాగాన ఒక రహస్యపుఅర తెరుచుకుంది. అందులో నుంచి ఒక కవరును బైటకుతీసేడు.

"శాంతా! ఇది మా నాన్నగారు తన అంత్యసమయంలో నాకిచ్చి, తన దిన కార్యముఅయిన తర్వాతనే దానిని చదవమని ఆదేశించేరు. అందులో వున్న రహస్యాన్ని సాధ్యమైనంత గోప్యంగా వుంచుతానని మాట తీసుకున్నారు. కాని ఇప్పుడు అది అసాధ్యమని తోచడంవల్ల నీకు ఇస్తున్నాను. ఇది నా తండ్రిగారి గౌరవమునకు సంబంధించినది. నా తండ్రి గౌరవమే నా గౌరవము. నా గౌరవమే నీ గౌరవము. ఈ రహస్యాన్ని నీమనసులో దాచుకో" అంటూ ఆ కవరును ఆమెచేతిలో పెట్టి, మంచంపై పడుకున్నాడు.

శాంత వుత్తరముతీసుకుని మెల్లగా చదువ సాగింది.

"బాబూ!

నా కోరిక ప్రకారము నీవు ఈ వుత్తరాన్ని నా దినకార్యము అయినతరువాతనే చదువుతుంటావని నమ్ముతున్నాను. నేను నా జీవితంలో చేసిన ఒక పాపకార్యాన్ని నా పుత్రుడవైన నీతో చెప్పడము తప్పుకాదు. అయినా బ్రతికివుండగానే నీతో చెప్పి మరల నీకు నా ముఖం చూపించలేక నా మరణానంతరము మాత్రమే నీకు తెలిసేలాగ నీకు ఈ వుత్తరము వ్రాస్తున్నాను, ఇందులోని సంగతులు సాధ్యమైనంత గోప్యంగా వుంచమని నా కోరిక.

ప్రతివ్యక్తి తనజీవితంలో ఏదో ఒక పొరబాటును చేసివుంటాడని నా నమ్మిక. అది తెలియని చిన్నతనంలోనే కావచ్చు, మంచిని మంచిగాను చెడ్డను చెడ్డగాను తెలుసుకోలేని యౌవనములోనే కావచ్చు, లేక వృద్ధాప్యంలోనే కావచ్చు. నేను నా యౌవనములో చేసిన ఒక పొరబాటును నీకు వ్రాస్తున్నాను.

"నీవు గర్భములో నుండగా పురిటికి మీ అమ్మ తల్లిగారింటికి వెళ్ళింది. పరదాలు తెలని ఆ చిన్న వయసులోనే మీ అమ్మను విడిచివుండడం నాకెంతో కష్టంగావుండేది. కాని ప్రక్క ఇంటిలో వున్న కాంతం అనే వితంతువుతో నాకు స్నేహం కలసి, నేను మీ అమ్మను కొంతవరకూ మరచిపోగలిగేను. కాంతం నేనూ చిన్నప్పటినుంచీ ఒకరినొకరం ఎరుగుదుము. ఆమెకు నాకంటె చాలా ముందుగానే వివాహం కావడం మరుసటి సంవత్సరమే వితంతువు కావడంకూడ జరిగిపోయింది. ఆమె కూడ నా పొత్తును కాంక్షిస్తూ వుండడంవల్ల నాపని చాలా తేలిక అయింది. మన దొడ్డిలో వున్న మామిడి చెట్టును ఎక్కి దాని కొమ్మలగుండా వాళ్ళ దొడ్డిలోనికి దూకి, మరల తెల్లవారుఝామున అదేవిధంగానే తిరిగి రావడంవల్ల మా స్నేహం సంగతి ఇతరులకు ఎవ్వరికీ తెలియని రహస్యమైపోయింది. కొన్ని మాసాల తర్వాత మీ అమ్మకు నీవు జన్మించినట్లు విని నేనెంతో మురిసిపోయేను. కాని నా మురిపెము మూన్నాళ్ళ ముచ్చట అయిపోయింది. నెల తిరుగకుండానే నిన్నూ నన్నూ ఈ లోకంలో విడిచి మీ అమ్మ వెళ్లిపోయింది.

అప్పటికి నేను యౌవనంలో వున్నప్పటికీ కాంతంతో స్నేహం ఫలితంగా నేను మరల వివాహప్రసక్తి తేలేదు. కాంతం నా విచారాన్ని గమనించి నన్ను మరపించడానికి తన శాయశక్తులా ప్రయత్నించి కృతకృత్యురాలు కాగలిగింది. ఆమె సాంగత్యంలో నేను మీ అమ్మను తాత్కాలికంగా మరువగలిగేను. మా స్నేహానికి ఫలితంగా కాంతం గర్భంధరించింది. మేము ఇద్దరమూ చాలా భయపడ్డాము. కాని కాంతం మొదటినుంచీ ఎవరికంటా పడడం అలవాటు లేదు గనుక ఆరహస్యాన్ని దాచగలిగేం. కాంతం ప్రసవసమయం వస్తుండగా మన దాసీ మనిషి సుబ్బులుకు మాత్రం ఈరహస్యం చెప్పి సహాయం చేయమని ప్రార్థించేను.

ప్రసవ సమయంలో సుబ్బులు ఎంతో సేవచేసింది. కాంత చాలా ప్రయాసపడింది. ప్రాణాపాయం కలుగవచ్చునని ముందుగా సందేహించినా, డాక్టరునుగాని, ఆఖరికి మంత్రసానినిగాని తీసుకురావడానికి ఆమె సుతరామూ ఒప్పుకోలేదు. రెండురోజులు మృత్యువుతో ఘర్షణపడి, ఒక ఆడశిశువును ప్రసవించి ఆ రాత్రి కాంతం ఈ లోకాన్ని విడిచింది. ఈ దృశ్యం నా కళ్ళఎదురుగానే జరగడంవల్ల నేనెంతగానో దుఃఖంతో కుమిలిపోయేను. కాంతం కథ అంతటితో ముగిసిపోయింది.

సుబ్బులును ఎవరికీ తెలియకుండా మన ఇంట్లో రెండ్రోజులు వుంచి, ఆరోజునే ఆమె వూరినుంచి వచ్చినట్లు, తనచెల్లెలు ఆడపిల్లను ప్రసవించి చనిపోవడంవల్ల, తాను ఆ శిశువును తీసుకువచ్చి పెంచుతున్నట్లు ఆమెచేత చెప్పించేను. ఆమెకు లక్ష్మి అని పేరు పెట్టేను. ఆమెకు కావలసిన ఖర్చులు నేను రహస్యంగా డబ్బు ఇస్తూనే వుండేవాడిని.

నా రెండు ప్రేమజ్యోతులూ, ఒకటి మీ అమ్మ రెండు ఈ కాంతం, ఇలా ఆరిపోవడంవల్ల నాలో ఎంతో విరక్తి కలిగిపోయింది. అప్పటికి ఏడాది దాటిన నిన్ను మీ తాతగారి ఇంటినుంచి తీసుకువచ్చి, తల్లి తండ్రిని నేనే అయి నిన్ను పెంచుకున్నాను.

లక్ష్మిని సరిగా గమనిస్తే నా రూపం స్పష్టంగా తెలుస్తుంది. నీది మీ తల్లిరూపు. లక్ష్మి మా అమ్మగారిలా నా లాగే వుంటుంది. లక్ష్మికి ఏ లోటూ రాకుండా కాపాడుతానని మరణశయ్యపై వున్న ఆమె తల్లికి వాగ్దానం ఇచ్చేను.

నీవు నా అసలు భార్యకుమారుడవు గనుక నా ఆస్తి సమస్తమూ నీకు చెందుతుంది. కాని నాయనా! నా రక్తం పంచుకుపుట్టిన లక్ష్మికి ఏ లోటూ రాకుండా నీవు ఆమెను కాపాడాలని నేను నిన్ను కోరుకుంటున్నాను. లక్ష్మిని సంతోషింపజేస్తే అమరలోకంలోని నా ఆత్మ తృప్తిపడుతుంది. నీ కన్నతండ్రియొక్క ఈ ఆఖరి కోర్కెను తీరుస్తావని నమ్ముతున్నాను."

నెమ్మదిగా చదివి వుత్తరము ముగించేసరికి శాంత కళ్లలో నీళ్లు తిరిగేయి. సత్యదేవ్ వెక్కి వెక్కి ఏడుస్తూ "శాంతా! నీవు మా నాన్నగారిని ఎరుగవు. చూసివుంటే లక్ష్మి ముఖంలో ఆయన పోలికలు స్పష్టంగా గమనించి వుందువు. ఆ కారణంవల్లనే ఆమె ముఖంలోనికి చూస్తూ మా నాన్నగారిని చూస్తున్నట్లు నేను తృప్తిపడేవాడిని. కాని నీవు దానిని వక్రోవిధంగా అర్థం చేసుకున్నావు. అందుకనే ఈ రహస్యం నీకు చెప్పవలసివచ్చింది."

"నన్ను క్షమించండీ" అంటూ శాంత సత్యదేవ్ గుండెమీద వాలిపోయింది. ★

అయిదారుగురు కూర్చుని ఉన్న ఇంటిసావిడలో కొంచెం నిశ్శబ్దం తర్వాత ఒకతను ఇలా అన్నాడు.

"అన్నట్లు మీ వేలువిడిచిన అల్లుడికి బదిలీ అయిందిటగా ఈ చుట్టుపట్లనించీ"

అందుకు అందులో ఒక పెద్ద మనిషి చేటంత మొహం చేసుకుని...

"వారం రోజులుగా నా కుడి కన్నూ మా ఆవిడ ఎడంకన్నూ ఎందుకు అదురుతున్నాయో ఇప్పుడు తెలిసింది. అం నగే; ఇదిగో నెలనెల్లాళ్ళంతా ఇవాళ ఇక్కడే భోజనం" అని ఊరుకున్నాడు.